పాఠకులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 19 ఏప్రిల్ 2026

చట్టాల గురించి మహిళలకు,బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

ఉరవకొండ, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలో దేవంగా కళ్యాణ మండపము నందు శనివారం రోజున జిల్లా ఎస్పీ జగదీష్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు ఉరవకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మహిళలు మరియు బాల బాలికల భద్రత పై పోలీసులు మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం మహిళా డిఎస్పి మరియు గుంతకల్ మహిళ డీఎస్పీ, కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వజ్రకరూర్ ఎస్సై హాజరయ్యారు, ఈ సందర్భంగా గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు అత్యాచారాలు, హింస పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు బాక్సా యాక్టివ్ దిసా యాక్టివ్ నిర్భయ యాక్టర్ తదితర చట్టాల గురించి చెప్పడం జరిగినది. అనంతరం కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు మాట్లాడుతూ నేటి సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఆకతాయిల పట్ల బాల బాలికలు అప్రమత్తంగా ఉండాలని చిన్న వయసులోనే బాల్య వివాహాలకు ప్రేరేపిస్తున్న వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని బాల్య దశలో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల దుష్ప్రభావాలు ఎదురవుతాయని వయస్సు మీద పడడం, టీనేజ్ ప్రెగ్నెన్సీకి కారణం అవుతుందని నిత్యజీవితంలో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని చిన్న వయసులో పెళ్లిళ్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సాధించి భవిష్యత్తును తీర్చుకోవాలని మరి ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్న వయసులో పెళ్లిళ్లకు ప్రయత్నిస్తే 1098 కాల్ చేయాలని మహిళలు బాలబాలికలపై జరుగుతున్న అత్యాచారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు అవగాహన కల్పించారు. మరి ముఖ్యంగా బాలబాలికలకు తల్లిదండ్రులు సెల్ఫోన్ ఇవ్వకూడదుని సెల్ఫోన్ వల్ల కలిగే నష్టాల గురించి అలాగే మహిళలు బాలబాలికలకు భద్రత విషయంపై అత్యవ పరిస్థితుల్లో క్రింది కనిపిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్లకు 1098,181,1930,100 ఫిర్యాదు చేయవచ్చని కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి, డీఎస్పీ శ్రీనివాస్, మహిళా డిఎస్పి మహబూబ్ బాషా, గుంతకల్ సీఐ, వజ్రకరూరు ఎస్సై నాగ స్వామి, పాల్తూరు ఎస్సై మురహరి, ఉరవకొండ టౌన్ సిఐ మహానంది, ఉరవకొండ ఎస్సై జనార్దన్, ఎంపీడీవో ఏ. రవికుమార్ గ్రామ ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు యుక్త వయసు బాలికలు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఉరవకొండ మండలం మహిళా సంరక్షణ కార్యదర్శిలు హాజరు కావడం జరిగినది

మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం

రాయదుర్గం, ఏప్రిల్ 18 (ఆనంత ప్రభ)

రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మహిళలు, బాలికల భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవిబాబు, అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా సమక్షంలో సీఐ జయా నాయక్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ, ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్‌లో బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని వివరించారు.

అలాగే మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళా రక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

ఈసందర్భంగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు మాట్లాడారు. జిల్లాలో ఎస్పీ గారి నేతృత్వంలో మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేశామన్నారు. క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారు మహిళల భద్రతను బలోపేతం చేయాలనే సంకల్పంతో స్త్రీరక్ష పోర్టల్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటా మహిళలు, చిన్నారుల సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని చేస్తున్నామన్నారు. పోలీసు స్టేషన్ వెళ్లకుండా ఇంటి నుండే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం పొందడమే స్త్రీరక్ష పోర్టల్ ఉద్దేశ్యమన్నారు.ఒకవైపు స్త్రీరక్ష పోర్టల్ ... మరోవైపు శక్తి యాప్ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు

ఇప్పేరు లో అంగన్వాడి పోషణ పక్వాడ కార్యక్రమం

కూడేరు, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

కుడేరు మండలంలోని ఇప్పేరు ఒకటి రెండు అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ

ముందుగా పోషణ పదార్థాలు ప్రయోజనాల గురించి వివరిస్తూ ఆ తర్వాత తల్లులతో సమావేశం నిర్వహించారు పిల్లల తల్లులతో పోషకాహార లోపాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు పోషకాహారం లోపం రాబోయే తరాల ఆరోగ్యము అభ్యాసన సామర్థ్యం ఉత్పాదకరమైన తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు పోషకాహార లోపం ప్రభావం 5 సంవత్సరం లోపు పిల్లలు తల్లుల మరణాలు రేటు పై కూడా ఉంటుందన్నారు శారీరక మానసిక ఎదుగుదల కుటుంబం పడుతుందని పేర్కొన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలు మహిళలలో పోషకాహార స్థితిని మెరుగుపరచడమే లక్ష్యంగా పోషణ పక్వాడ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు లోపపోషణతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషకాహారము అందాల్సిన అవసరం ఉందని పిల్లలు కౌమార దశలో ఉన్నవారు గర్భిణీలు పాలిచ్చే తల్లులు పోషకాహార ఫలితాలు మెరుగుపరచలంటే ప్రజల భాగ్యసామను తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు పోషకాహార లోపంతో అనేక సమస్యలు అన్నారు అదే విలేజ్లో చౌకగా దొరికే పోషకాహార పదార్థాల గురించి వివరించారు ముఖ్యంగా తల్లులు

పిల్లలకు మొబైల్స్ దూరం పెట్టాల్సిన అవసరం ఉంటుందని చెప్పడం జరిగింది ఎందుకంటే చిన్న వయసులో మొబైల్ చూడడం వల్ల కంటి చూపు మందగిస్తుంది అలాగే మైండ్ డెవలప్మెంట్ కాదని బయట జంకు ఫుడ్ జ్యూస్ గాని కుర్ కుర్స్ గాని చిప్స్ గాని పానీపూరి గోబీ ఎగ్ రైస్ అలాంటివి బయట పదార్థాలు పిల్లలకు పెట్టకూడదని తల్లులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మహిళా పోలీస్ శాంతి కుమారి అంగన్వాడి వర్కర్స్ పారిజాత నిర్మల దేవి చింతలమ్మ లక్ష్మీదేవి తల్లులు పాల్గొనడం జరిగినది

మంత్రి ఇలా కాలో మహిళలకు త్రాగునీటి కష్టాలు

కూడేరు, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన సొంత నియోజకవర్గం వేసవి లో మహిళలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. కూడేరు మండలం లోనే గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమిస్తూ సర్వాధికారాలు ఒప్పు జెప్పారు. దాంతో గ్రామపంచాయతీలో కార్యకలాపాలను నిర్వర్తించాల్సిన బాధ్యత స్పెషల్ అధికారులది. అయితే స్పెషల్ అధికారులు మాత్రం సర్వాధికారాలు విస్మరిస్తూ మండల వ్యాప్తంగా మౌలిక ఏర్పాట్లను (విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం) లాంటి ఏర్పాట్లను గాలికి వదిలేశారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడిని తీర్చాల్సిన స్పెషల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామాల్లో మహిళలకు త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గతంలో గ్రామపంచాయతీ సర్పంచులు ఉండేవారు.తాము నమ్ముకున్న ప్రజల కోసం

బిల్లుల రాని రాకపోని తాగునీటి మోటర్లు, పైపులు మరమ్మతులు చేస్తూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూసుకునేవారు. మరి స్పెషల్ అధికారులకు మాత్రం గ్రామాల్లో ప్రజల తాగునీటి కష్టాలు మాత్రం అసలు పట్టడం లేదు. గత రెండు రోజుల క్రితం స్వయానా జిల్లా కలెక్టర్ పీఏ పీ ఆర్ డ్యామ్ ను సందర్శించి అధికారుల సమక్షంలోనే గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూసుకోవాలని ఆదేశించినప్పటికీ స్పెషల్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేకతర్ చేస్తూ గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడిని సృష్టిస్తు ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక మహిళలు వాపోతున్నారు

యాడికిలో వర్షపు నీటి సంరక్షణ పనులకు శ్రీకారం

యాడికి, ఏప్రిల్ 18 (అనంత ప్రభ)

యాడికిలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో వర్షపు నీటి సంరక్షణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డి ఎల్ డి వో విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనాల పైకప్పులపై పడే వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసి, భవిష్యత్ అవసరాలకు వినియోగించడం లేదా భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సమర్థవంతమైన పద్ధతిగా ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా నీటి కొరత తగ్గడంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని, ఇళ్లకు, అపార్ట్‌మెంట్‌లకు, పాఠశాలలకు, వాణిజ్య భవనాలకు ఈ విధానం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. సేకరించిన నీటిని ట్యాంక్‌లలోకి లేదా బావుల్లోకి మళ్లించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. అనంతరం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, సుస్థిర అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం పరిసరాలను శుభ్రంగా ఉంచడం, పచ్చదనం పెంపొందించడం, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, యాడికి గ్రామ పంచాయితీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ మండల కన్వీనర్ దడియాల ఆది, వెలిగండ్ల ఆదినారాయణ, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, హాజీ పీరా, చాంద్ బాషా, వాల్మీకి రవి, సచివాలయ మహిళా పోలీసులు ఇంద్రజ, జీవిత, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

జీవవైవిధ్య పంటలపై రైతులకు అవగాహన .....మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్

శింగనమల, ఏప్రిల్ 18 (ఆనంత ప్రభ)

సింగనమల మండల పరిధిలోని శోధన పల్లి గ్రామంలో డిపిఎం లక్ష్మానాయక్ ఏపీ సి ఎన్ ఎఫ్ యూనిట్ ఇన్చార్జి రామచంద్ర ఆదేశాల మేరకు రైతు పరుశురాముడు పొలంలో వైవిధ్య పంటలపై రైతులకు ఆర్ ఎస్ కె సిబ్బందికి ఐ సి ఆర్ పి లకు డెమో చూపించడం జరిగింది . ఆరు రకాల ప్రధాన పంటలు 20 రకాల జీవ వైవిధ్య పంటల విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి ఘనజీవామృతతో పాటు విత్తడం జరిగింది పిఎండిఎస్ వల్ల ఉపయోగాలు భూమిలో ఉన్న అన్ని రకాల పోషకాల గురించి తెలిపారు 50% కలుపు నివారిస్తుంది భూమి కోతకు గురికాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు అలాగే మండల వ్యవసాయ అధికారి అన్వేష్

కుమార్ ఆప్ మాన్ మోడల్ గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ఏపీ సి.ఎన్.ఎఫ్ ఎఫ్ యూనిట్ ఇంచార్జ్ ఎన్ ఎఫ్ ఐ భరత్ కుమార్ రెడ్డి సౌభాగ్య విహెచ్ఎ లు ఉమాదేవి చంద్రకళ ముని కుమార్ ఆదినారాయణ అనిత ఆర్ ఎస్ కె సిబ్బంది ఐ సి ఆర్ పి లో సంజీవ్ కాంతా నాగలక్ష్మి లక్ష్మి నాగవేణి తదితరులు పాల్గొన్నారు